# అగ్రనేత

తెలుగు దిన పత్రిక


TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :09 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 23-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## హైదరాబాద్‌లో హిట్ అండ్ రన్.. వ్యక్తిని ఢీకొట్టి డాక్టర్ పరార్

హైదరాబాద్,ఫిబ్రవరి22: రాష్ట్ర రాజధానిలో నిత్యం ఎక్కడో ఒక చోట హిట్ అండ్ రన్ ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా గురువారం తెల్లవారుజామున బొల్లారం పరిధిలో వేగంగా కారు నడుపుతూ వచ్చిన ఓ వైద్యుడు.. తోపుడుబండ్లపైకి దూసుకెళ్లాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న పలువురు స్థానికులు వెంటాడి కారును అడ్డగించి వైద్యుడిని పట్టుకున్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి నగరంలోని ఓ ఆస్పత్రికి చెందిన న్యూరోసర్జన్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో సయ్యద్ పాషా అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. తన ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తామని చెప్పి బాధితుడిని కారులో తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అత్తాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పాషాను చేర్పించి అక్కడి నుంచి వైద్యుడు పరారయ్యాడు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని.. బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబసభ్యులు వాపోయారు.

# జగన్ వ్యాఖ్యల వల్లే ఈ దాడులు: చంద్రబాబు



అమరావతి,బహిరంగ సభల్లో సీఎం జగన్ చేస్తున్న వ్యాఖ్యల కారణంగానే వైసీపీ రౌడీ మూకలు రెచ్చిపోయి పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై వరుస దాడులకు తెగబడుతున్నాయని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. చొక్కా చేతులు మడతపెట్టండని హింసను ప్రేరేపించేలా జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడుల్ని అడ్డుకోవడం, నిందితుల్ని పట్టుకొని కఠిన శిక్షలు పడేలా చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పత్రికా స్వేచ్ఛకు తీవ్ర విఘాతం కలుగుతోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. తన అవినీతిని ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లను లక్ష్యంగా చేసుకొని జగన్ పదేపదే బురదజల్లుతున్నారని మండిపడ్డారు. పోలీసుల్ని ప్రయోగించి ఆయా మీడియా సంస్థల యాజమాన్యాలపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని, వారిని తన దారికి తెచ్చుకోవాలనే ఇలా చేస్తున్నారని తెలిపారు. వారం రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో విలేకర్లు, మీడియా సంస్థలపై జరిగిన దాడుల్ని ప్రస్తావిస్తూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి చంద్రబాబు లేఖ రాశారు. దాడులకు బాధ్యుడైన జగన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ సీఎం అయినప్పటి నుంచీ పత్రికా స్వేచ్ఛను హరించే చర్యలు ప్రారంభమయ్యాయని లేఖలో చంద్రబాబు అన్నారు. వైసీపీ ఇసుక మాఫియాను వెలుగులోకి తెచ్చారనే కోపంతో అమరావతి మండల 'న్యూస్‌టుడే' విలేకరి పరమేశ్వరరావుపై ఈ నెల 14న హత్యాయత్నం చేశారని చంద్రబాబు ప్రస్తావించారు. 18న రాప్తాడు 'సిద్ధం' సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై విచక్షణారహితంగా దాడి చేశారని అన్నారు. వైకాపా ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి అరాచకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని కర్నూలు నగరంలోని 'ఈనాడు' కార్యాలయంపై ఆయన అనుచరులు మంగళవారం దాడి చేసి, గంటసేపు భీతావహ వాతావరణం సృష్టించారని అన్నారు. వైసీపీ సభను కవర్ చేసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరి వీరశేఖర్‌పై దాడి జరిగిందని గుర్తు చేశారు. ఈ దాడి ఘటనలపై వేగంగా దర్యాప్తు చేసి నిందితుల్ని పట్టుకునేలా పోలీసుల్ని ఆదేశించాలని కోరారు. ఈ లేఖ ప్రతులను కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ప్రజల్లో జనసేనపై అభిమానం ఉందని దాన్ని ఓటుగా మార్చేందుకు ఈ క్షణం నుంచే పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆ పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున అంతా ఐక్యంగా ముందుకెళ్లాలని జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. అప్రజాస్వామిక, ఫ్యాక్షన్ ధోరణితో వెళ్తున్న సీఎం జగన్‌ను అడ్డుకోవాలంటే తెలుగుదేశానికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని తూర్పుగోదావరి జిల్లా నేతలకు స్పష్టంచేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం, అనపర్తి, రాజానగరం నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ముఖ్యనాయకులతో మంగళవారం పవన్ సమావేశమయ్యారు. జనసేనను స్థాపించిన తరవాత పార్టీని ఈ స్థాయికి తెచ్చే క్రమంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, అవమానాల గురించి వివరించారు. జనసేన ఒంటరిగా పోటీచేయాలని, ఎక్కువ స్థానాలు డిమాండ్ చేయాలని అనేక సూచనలు వస్తున్నాయన్న పవన్...అలా చేస్తే 40 స్థానాల్లో గెలిచే బలం జనసేనకు ఉందన్నారు. అందుకు సమర్థ ఎలక్షనీరింగ్ చేసే అభ్యర్థులు ఉండాలని ఎక్కువ స్థానాలు డిమాండ్ చేసి తీసుకుని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతే వైకాపాకు లబ్ధి చేకూరుతుందని నేతలకు వివరించారు. మరో దఫా వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అస్తవ్యస్తమవుతుందన్న పవన్ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తెలుగుదేశంతో పొత్తు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

# మణికొండలో చైర్మన్ పై వీగిన అవిశ్వాసం..

మణికొండ, హైదరాబాద్‌లో ప్రముఖ ప్రాంతంగా ఎదిగిన మణికొండ మునిసిపాలిటీలో చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పై అసమ్మతి కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అవిశ్వాసం ప్రతిపాదించిన కౌన్సిలర్ ఓటింగ్ కు దుమ్మా కొట్టడంతో అవిశ్వాసం తుస్ మంది. చైర్మన్ సహా మణికొండ మునిసిపాలిటీలో మొత్తం 20మంది కౌన్సిలర్లు ఉన్నారు. గత నెలలో కొందరు చైర్మన్ పై అవిశ్వాసం ప్రతిపాదించారు. అయితే, ఆ తర్వాత రాజకీయం అనేక మలుపులు తిరిగింది. వాస్తవానికి చైర్మన్ కు తగిన బలం ఉన్నప్పటికీ.. అసమ్మతి కౌన్సిలర్లు పట్టు విడవలేదు. ఇరుపక్షాలు క్యాంపు రాజకీయాలు నిర్వహించాయి. చివరకు గురువారం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ కు హాజరైన అసమ్మతి క్యాంపు కౌన్సిలర్లు 8 మంది మాత్రమే. దీంతోనే తీర్మానం వీగిపోయినట్లు స్పష్టం కావడంతో వీరంతా బలం లేదని తెలిసి మునిసిపల్ కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. కాగా, అవిశ్వాసం ప్రతిపాదించిన కౌన్సిలర్లలో ఆలస్యం నవీన్, పి.శైలజ, బి.పద్మారావు, ఎన్.వందన నాగేష్, వి.హైమాంజాలి అనీల్ కుమార్, బి.కావ్య శ్రీరాములు, కె.నాగలక్ష్మి, బి.శ్వేతా రవికాంత్ రెడ్డి గురువారం ఓటింగ్ కు వచ్చినవారిలో ఉన్నారు. వీరిలో ముగ్గురు బీజేపీ, ముగ్గురు బీఆర్ఎస్, ఒకరు కాంగ్రెస్ వారు కాగా మరొకరు స్వతంత్ర కౌన్సిలర్.

పంతం నెగ్గించుకున్న చైర్మన్..



తనపై ప్రతిపాదించిన అవిశ్వాసంలో పస లేదని.. అది పైసల విశ్వాసమని కాంగ్రెస్ పార్టీకి చెందిన మణికొండ మునిసిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ మొదటినుంచి అంటున్నారు. దీనికి తగ్గట్లే గురువారం అవిశ్వాసం వీగిపోయిందా ? అనిపిస్తోంది. చైర్మన్ మినహా 19మంది కౌన్సిలర్లు ఉండగా.. వీరిలో 8 మంది మాత్రమే అవిశ్వాసంపై ఓటింగ్ కు వచ్చారు. అంటే.. సరైన సంఖ్యా బలం లేదని తేలిపోయింది. దీంతో చైర్మన్ పంతం నెగ్గినట్లైంది. కాగా, మునిసిపాలిటీలో నాలుగేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో హంగ్ ఏర్పడింది.

# పోలీసులు హౌస్ అరెస్టులు చేసే రేంజ్ దాకా కాంగ్రెస్‌ను తెచ్చిన షర్మిల !



హైదరాబాద్, ఏపీలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లుగా నిద్రపోతోంది. ఆ పార్టీ ఏదైనా ఆందోళనకు పిలుపునిచ్చిన సందర్భాలు దాదాపుగా లేవు. ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. ఎందుకంటే.. ఆ పార్టీకి ఎవరూ లీడర్,క్యాడర్ లేరు. ఉన్నా.. గట్టి నాయకత్వం లేకపోవడంతో ఎవరూ తెరపైకి వచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ నేతలను హౌస్ అరెస్ట్ చేస్తున్నారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీకి కూడా భయపడే పరిస్థితి వచ్చింది. ఈ ఘనత నిస్సందేహంగా షర్మిలదే. మెగా డీఎస్సీ పేరుతో జగన్ రెడ్డి యువతను మోసం చేశారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం మూడు సార్లు డీఎస్సీ వేసిన అరకొర పోస్టులతో అబద్దాలు ఆడుతూ తాము రాగానే మెగా డీఎస్సీ వేస్తామని యువతను ఊహించారు. ఐదేళ్ల పాటు ఎలాంటి డీఎస్సీ ఇవ్వకపోగా ఎన్నికలకు ముందు అరకొర పోస్టులతో తప్పుడు నిబంధనలతో... డీఎస్సీ వేశారు. అది కూడా కోర్టు కేసుల్లో పడింది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు రూల్స్ తో డీఎస్సీ ఇచ్చి ఆ నోటిఫికేషన్ పనికి రాకుండా చేశారన్న వాదన వినిపిస్తోంది. ఇలాంటి సమయంలో డీఎస్సీ కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ప్రకటించింది. మంత్రుల ఇళ్లను ముట్టడించిన ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు ఇప్పుడు సెక్రటేరియట్ ముట్టడికి సిద్ధమయ్యారు. స్వయంగా షర్మిల సెక్రటేరియట్ ముట్టడికి. కుమారుడి పెళ్లి పనుల్లో ఆలస్యం.. ఆమె ముట్టడికి రెడీ అయ్యారు. అయితే షర్మిలతో పాటు కాంగ్రెస్ నేతలను హౌస్ అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే షర్మిల పార్టీ ఆఫీసుకు చేరుకుని పార్టీ ఆఫీసులోనే రెస్ట్ తీసుకున్నారు. అక్కడ్నుంచే సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లనున్నారు. ఎలాగైనా ముట్టడి నిర్వహించి తీరాలన్న పట్టుదలతో షర్మిల ఉన్నారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీని నియంత్రించడానికి కూడా వందల మంది పోలీసులను ఉపయోగించాల్సి వస్తోంది. వైసీపీ దిగిపోయిన ఇదే సాక్షాత్తూ పరిస్థితి.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని మోదీ పోస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర రూ.340కు చేరింది. 2023-24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో 'దిల్లీ చలో' ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్-హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు దిల్లీ దిశగా తమ నిరసనను ఉధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడింది. ఇదిలావుంటే రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని.. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు. యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో దిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన



తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పంటలకు కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు. పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల డిమాండ్లపై విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

హైదరాబాద్,ఫిబ్రవరి 22: అటు నుంచి నరుక్కు వద్దాం అన్న రీతిలో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొదపెడాతమన్న రీతిలో రాజకీయాలు ఉండబోతున్నాయి. ఆ పార్టీని లేవకుండా చేయాడమే ప్రధాన వ్యూహంగా రాజకీయం నడుస్తోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో మూడో అబ్యర్థిగా పోటీ పెట్టాలన్న ఆలోచన ఉన్నా కాంగ్రెస్ ఎందుకనో మిన్నకుంది. బిఆర్ఎస్‌కు ఛాన్స్ ఇచ్చింది. వద్దిరాజు ఎంపిగా గెలుపొందారు. అవసరాన్ని బట్టి ఎంపిలు, ఎమ్మెల్యేలు ఎప్పుడైనా అధికార పార్టీలో చేరడం ఖాయం. తాజా రాజకీయాల్లో అధికారంలో లేకుండా ఉండలేకపోతున్నారు. అధికార పార్టీలో ఎప్పుడు దుంకుదామా అన్న ఆత్రుతతో ఉన్నారు. అయితే గతానికి భిన్నంగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. చాలా దూకుడుగా ఉండే సిఎం రేవంత్ రెడ్డి ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వెంటనే ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఎందుకంటే వారు ఎప్పుడైనా పార్టీలో చేరుతారు. అందుకే జాగ్రత్తగా వెళుతున్నారు.

ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేలా చేస్తున్నారు. ఎందుకంటే రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే గ్రామస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుంది. ఇదే వ్యూహంతో సిఎం రేవంత్ ఇప్పుడు ముందుకు సాగుతున్నారు. అందుకే కాంగ్రెస్ క్షేత్రస్థాయి రాజకీయం మారుతోంది. మరోపక్క, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడం దృష్టి పెట్టిన కాంగ్రెస్ కూడా మునిసిపాలిటీలపై పట్టుకోసం అడుగులు వేస్తోంది. లోక్‌సభ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో సగానికిపైగా మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు గతంలో బీఆర్ఎస్ ఏ ఎత్తుగడలు వేసిందో అవే ఎత్తులను హస్తం నేతలు ఇప్పుడు అమలు చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగడానికి ఇంకా ఏడాది గడువు ఉండడంతో మెజారిటీ పాలక వర్గాలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుందని గుర్తించవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచిన అభ్యర్థులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గూటికి చేరడం చూశాం. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ సీన్ రివర్స్ అయ్యింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. గతంలో కాంగ్రె÷-సను వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారు కూడా సొంతగూటికి చేరుతున్నారు. మునిసిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు అధికమయ్యాయి. ఇన్నాళ్లూ బీఆర్ఎస్ చేతిలో ఉన్న మునిసిపాలిటీ పాలకవర్గాలు ఒక్కొక్కటిగా హస్తగతం అవుతున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికలు వల్లనైతేనేమి, ఎక్స్ అఫీషియో ఓట్లు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల



ఫిరాయింపుల వల్లనైతేనేమి రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో 90 శాతానికి పైగా బిఆర్ఎస్ పార్టీకే దక్కాయి. దీంతో రాష్ట్ర స్థాయి నుంచి స్థానిక సంస్థల వరకూ బీఆర్ఎస్ హవా నడిచింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. మున్సిపాలిటీల పాలకవర్గాలు అధికార పార్టీ బాట పడుతు న్నాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటిదాకా 34 మున్సిపాలిటీల పాలక వర్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ్యులు అవిశ్వాస తీర్మానాలు పెట్టారు. ఇందులో 30 మున్సిపాలిటీల్లో పాలకవర్గ సమావేశాలు కూడా జరిగాయి. వీటిలో 15 మున్సిపాలిటీల్లో పాలకవర్గం ఎన్నికలకు నోటిఫికేషన్లూ జారీ అయ్యాయి. తొమ్మిది మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగ్గా ఆరు మున్సిపాలిటీల్లో జరగాల్సి ఉంది. ఎన్నికలు జరిగిన 9 మున్సిపాలిటీలూ అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం అయ్యాయి. మహబూబ్‌నగర్, నేరేడుచర్ల, కోదాడ, భూపాలపల్లి, నాస్‌పూర్, మంచిర్యాల, నల్లగొండ, వేములవాడ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరగా.. జగిత్యాల, భువనగిరి, ఖానాపూర్, హుజూర్‌నగర్, సుల్తానాబాద్, నారాయణఖేడ్ మున్సిపాలిటీల పాలకవర్గ ఎన్నికలు ఈ నెల 28న జరగనున్నాయి. ఇవి కాక మరో 20 మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కసరత్తు జరుగుతోంది. మరోపక్క, బీఆర్ఎస్ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు అధికార కాంగ్రెస్ పార్టీ టచ్‌లోకి వెళుతున్నారు. ఇవి హస్తగతం అయితే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. ఎన్నికల ముందు దీనిని పూర్తి చేసుకుని తరవాత ఎమ్మెల్యేల వైపు చూడవచ్చన్నది కాంగ్రెస్ ఎత్తుగడగా ఉంది. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఈ కసరత్తు పూర్తి చేసే అవకాశం ఉంది.

# మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంట్లో సీబీఐ సోదాలు



న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (సత్యపాల్ మాలిక్) ఇంట్లో సీబీఐ అధికారులు సోదాలు చేస్తున్నారు. జలవిద్యుత్ ప్రాజెక్టు కాంట్రాక్టుకు సంబంధించిన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ (సీబీఐ).. గురువారం ఉదయం ఢిల్లీతోపాటు వివిధ పట్టణాల్లో ఆయనకు సంబంధించిన 30 చోట్ల దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో సుమారు 100 మంది అధికారులు ఉన్నారు.ఆయన గవర్నర్‌గా ఉన్న కాలంలో రూ.2,200 కోట్ల విలువైన కిరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు నిర్మాణపనులకు సంబంధించిన అనుమతుల విషయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై 2022, ఏప్రిల్‌లో సత్యపాల్ మాలిక్ సహా ఐదుగురిపై సీబీఐ కేసు నమోదుచేసింది. 2018, ఆగస్టు 23 నుంచి 2019, అక్టోబర్ 30 వరకు ఆయన జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే.కాగా, సీబీఐ సోదాలపై సత్యపాల్ స్పందించారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ.. తన నివాసంపై నిరంకుశ శక్తులు దాడులు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సోదాల ద్వారా తన డ్రైవర్, సహాయకుడిని అనవసరంగా వేధిస్తున్నారని. దాడులకు తాను భయపడేది లేదని, రైతుల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు. ఈ చర్యలు తనను నిలువరించలేవని సామాజిక వేదిక ఎక్స్ (ట్విట్టర్)

## సంపాదకీయం

శుక్రవారం 23-02-2024

# ప్రజలను వెంటాడుతున్న విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. గత ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరగొట్టింది. లోపాలు బయటకు రాకుండా...లోపాల వార్తలను ప్రచురించకుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు..ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియచేస్తోంది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్ప చేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తున్నారు. నిజానికి విద్యుత్ బిల్లులు....విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం ఆందోళన కలిగిస్తోంది. దీనిని కొత్తగా వచ్చిన ప్రభుత్వం సవరించాల్సి ఉంది. గత ఏడాది నుంచే ఈ డెవలప్‌మెంట్ చార్జీలు కట్టాలంటూ బిల్లుల కింద సూచించినప్పటికీ వినియోగదారులు గమనించలేకపోతున్నారని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి బిల్లుల్లోనే కలిపి ప్రస్తుతం ఇవ్వడంతో బిల్లులు అధికంగా వచ్చాయంటున్నారు. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడంతో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టలు తప్పడం లేదు. వారబంది అమలు చేస్తుండటం వల్ల పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరా లకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి.

# ప్రకాశంలో వైసీపీకి కోల్పోతున్న పట్టు



ఒంగోలు,: ఉమ్మడి ప్రకాశం జిల్లాపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోతోందా? సంస్కరణల పేరిట చేపట్టిన మార్పులు ఆ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయా? నాయకుల మధ్య సఖ్యత, ఐక్యత కూడా లోపిస్తోందా? అంటే ఔననే అంటున్నారు పరిశీలకులు. మరో రెండు మాసాల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ప్రకాశం జిల్లా వైసీపీలో జరుగుతున్న మార్పులు.. నేతల మధ్య విభేదాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పదేపదే ప్రాంతీయ సమన్వయకర్తలు మారుతున్నా సమన్వయం చేయలేకపోతున్నారు. ప్రకాశం జిల్లాలోని కీలకమైన గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని వైఎస్సార్ సీపీ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు అధికమయ్యాయి. ఈ జిల్లాలో తొలుత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆ తర్వాత ప్రస్తుత టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, అనంతరం రాజ్యసభ సభ్యుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుంబాకం విజయసాయిరెడ్డి ప్రాంతీయ సమన్వయకర్తలుగా పనిచేశారు. అయినా పార్టీని ఏకతాటిపై నడపడంలో విఫలమయ్యారు. ఇక, ఎన్నికలకు ముందు మరో సంచలన మార్పు చోటు చేసుకుంది. చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ని ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. దీంతో సమస్యలు తీరకపోగా.. మరింతగా పెరిగాయనే వాదన వినిపిస్తోంది. ఒకప్పుడు చిన్న కార్యక్రమమైనా.. వైఎస్సార్ సీపీలో పెద్ద ఎత్తున ఉత్సాహం ఉండేది. నాయకులు ఎక్కడెక్కడ నుంచో వచ్చి పాల్గొనేవారు. కానీ, తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. సింగరాయకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయకర్త హోదాలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. అయినా శ్రేణుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. భారీగా కార్యకర్తలు హాజరవుతారని ఏర్పాట్లు చేసినా.. ఎక్కడా ఆ మేరకు రాలేదు. ఇక, ఎస్సీ నియోజకవర్గమైన కొండపిలో మొదటి నుంచి వరికూటి అశోక్‌బాబు వర్గం మాదాసి వెంకయ్య వర్గాలకు మధ్య వివాదం ఉంది. దీంతో వీరిద్దరూ కూడా ఈ కార్యక్రమానికి ముఖం చాటేశారు. యర్రగొండపాలెం కొత్త సమన్వయకర్తగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ వర్గానికి కూడా ఆహ్వానం లేదని సమాచారం. దీంతో వారు కూడా దూరంగానే ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి హాజరైనా శిలాఫలకంపై పేరు లేకపోవడంతో కినుక వహించి వేదిక పైకి వెళ్లలేదు.ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొండపి నియోజకవర్గానికి సమన్వయకర్తగా ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను నియమించారు. అయితే.. ఆయన ఇక్కడకు వచ్చి రెండు నెలలు దాటిపోయింది. అప్పటి నుంచి ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయినప్పటికీ వర్గ విభేదాలు చక్కదిద్దడంలో విఫలమవుతున్నారు. రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు మాత్రమే ఆయన వెన్నంటి నడుస్తున్నారు. మిగిలిన వర్గాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. వైఎస్సార్ సీపీ అధిష్టానం వైఖరిపై ఇటీవల కాలంలో విముఖత వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లోలోన రగిలిపోతున్నారు. ఒంగోలు ఎంపీ స్థానాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డికే కేటాయించాలంటూ ఆయన పట్టిన పట్టును పార్టీ అధిష్ఠానం పట్టించుకోలేదు. అంతేకాదు.. ఆ వెంటనే ఈ స్థానానికి తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించింది. ఎంపీ మాగుంట కోసం పట్టుబట్టిన బాలినేని.. ఒంగోలు ఇళ్లపట్టాలకు నిధుల కేటాయింపు, సీఎంతో సంప్రదింపుల అనంతరం మెత్తబడ్డారు. నూతన సమన్వయకర్త చెవిరెడ్డితో సర్దుకుపోయారు. ఈ పరిణామాల తర్వాత ఇటు మాగుంట, అటు బాలినేని ఇద్దరూ ఏ వేదిక పైనా ఇంతవరకు తారసపడలేదు. మరోవైపు.. నూతన సమన్వయ కర్తగా బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందరినీ కలుపుకొని పోవాలని భావిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం ఆయనకు కలిసి రావడం లేదేని అంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాలుగు స్థానాల్లో(చీరాల-పర్చూరు-అద్దంకి-కొండపి) విజయం దక్కించుకుంది. వీరిలో ఒకరు పార్టీ ఫిరాయించి వైఎస్సార్ సీపీకి అనుకూలంగా మారారు. వచ్చే ఎన్నికల నాటికి ఆ సీట్లు కూడా తాము దక్కించుకోవాలని వైఎస్సార్ సీపీ భావిస్తున్నా.. ఆ మేరకు క్షేత్రస్థాయిలో అయితే పరిస్థితి కలిసి రావడం లేదని పార్టీ సీనియర్లు నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్లాంట్ల ప్రైవేటీకరణతో మరింత భారం

విజయవాడ, ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. ఇటువంటి భారీ కీలకరంగ పరిశ్రమను ప్రయివేటుకు 25 సంవత్సరాలకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించడం...రాష్ట్ర ప్రయోజనాలకు పూర్తి వ్యతిరేకిస్తున్నారు. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.

# ఉత్పత్తుల గురించి ఉన్నది ఉన్నట్టు చెప్పే డిజిటల్ సామాజిక కార్యకర్త



యూట్యూబ్‌లో వీడియోలు పెడితే ఎంత వస్తుంది? ఎవరికి ఎంత వస్తుందో తెలియదు కానీ. నితిష్ రాజ్‌పుత్ నెలకు 25 లక్షలు సంవత్సరానికి మూడు కోట్లు వస్తాయి. సామాజిక అంశాల పై విస్తృత సమాచారం అందిస్తూ అతడు చేసే వీడియోల వల్లే ఈ ఆదాయం. వ్యాపార వాణిజ్య సంస్థలు తమ బ్రాండ్ పేరు కోసం పెద్ద పెద్ద సెలబ్రిటీలతో ఎలా యాడ్స్ చేయిస్తాయో నితిష్ రాజ్‌పుట్ తన 30 నిమిషాల వీడియోలో వాటి గురించి వివరిస్తాడు. ఎలాగైతే ఆల్కహాల్ కంపెనీలు తమ బ్రాండ్ ప్రచారం కోసం మంచి నీళ్లు, మ్యూజిక్ సీడీలను తమ బ్రాండ్‌తో యాడ్స్ చేస్తాయో... పాన్ మసాలా కంపెనీలు కూడా అదే దారిలో సినిమా స్టార్స్‌ను పెట్టి లాఘవంగా 'ఇలాచీ', 'గులాబ్' అంటూ దొంగ యాడ్స్ చేస్తాయని వివరిస్తాడు. అమ్మేది మాత్రం పొగాకు ఉత్పత్తులనే అని తెలుపుతాడు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల్లో నేరుగా ప్రభుత్వం ఎలా భాగస్వామ్యం అయి ఉందో కూడా చెప్తాడు. ఇంత సవివరంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా దాదాపుగా రాయదు. అందుకే నితిష్ రాజ్‌పుట్ వీడియోలకు అంత డిమాండ్.అన్ని వైపుల సమాచారంనితిష్ రాజ్‌పుట్ 2020లో తన పేరు మీద 'నితిష్ రాజ్‌పూట్ యూట్యూబ్ చానెల్'ను మొదలుపెట్టాడు. అందులో తనే మాట్లాడుతుంటాడు. ఏం మాట్లాడతాడు? ఒరిస్సాలో ట్రైన్ యాక్సిడెంట్‌కు కారణాలేమిటి? మణిపూర్‌లో ఏం జరుగుతోంది? ఖలిస్తాన్ ఉద్యమంలో వాస్తవం ఎంత? తాలిబన్‌లంటే ఎవరు? క్రెడిట్ కార్డ్స్‌లో మోసం ఎలా జరుగుతుంది... ఇలాంటి అంశాలతో వీడియోలు చేస్తాడు. అయితే ఇవి పైపైన చేసే వీడియోలు కాదు. దాదాపు పరిశోధనాత్మక జర్నలిజం స్థాయిలో ఉంటాయి.తీసుకున్న అంశంలో ఏదో ఒక పక్షం వహించకుండా అన్ని పక్షాల వైపు నుంచి సమాచారాన్ని రాసి పోస్ట్ చేస్తాడు. అంతే కాదు చరిత్రలో జరిగిపోయిన కొన్ని ఘటనలను కూడా వివరిస్తాడు. ఉదాహరణకు ఇజ్రాయిల్- పాలస్తీనాల మధ్య గొడవ. ఇలా ఒకటనేముంది మ్యూచువల్ ఫండ్స్ దగ్గరి నుంచి స్టాక్ మార్కెట్ పాఠాల వరకూ అన్నీ చెబుతాడు. అందుకే రెండేళ్ల కాలంలోనే అనూహ్యమైన విజయం సాధించాడు. ఉత్తరప్రదేశ్ కుర్రాడునితిష్ రాజ్‌పుట్ ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ అనే చిన్న ఊళ్లో పుట్టాడు. ఇప్పుడు అతనికి 33 ఏళ్లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బి.టెక్. చేసి ఐ.టి. కంపెనీల్లో పని చేశాడు. కాని తనకంటూ ఒక సొంత అస్తిత్వం, ఆర్థిక అంతస్తు ఉండాలని ఆశించి 2020లో వీడియో చానల్ ప్రారంభించాడు. సగటు మనిషికి నిత్యం కనిపించే విషయాలే లోతుగా తెలియచేయడం అతడు ఎంచుకున్న ఫార్ములా.ఉదాహరణకు బిట్‌కాయిన్ కథా కమామిషు ఏమిటి అనే వీడియో చూస్తే దాని గురించి మనకు దాదాపుగా ఓ సమగ్ర అవగాహన వస్తుంది. ఎయిర్‌పోర్ట్‌లు ఎలా ఆదాయం గడిస్తాయి అనేది అతని మరో వీడియో. బాలీవుడ్‌లో భారీ సినిమాలు ఎలాప్ అయినా డబ్బులెందుకు వస్తున్నాయి అనేది మరో వీడియో. స్పష్టంగా, డేటా విజువల్స్‌తో మంచి ఎడిటింగ్‌తో అతను ధారగా చెప్పుకుపోతాడు. 50 లక్షల ఫాలోయెర్లునితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్ చానల్‌కు 35 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఇవన్నీ కలిపి మొత్తం 50 లక్షల మంది అతణ్ణి ఫాలో అవుతున్నారు. నితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ చేసిన వీడియోలకు 25 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోల్లో యాడ్స్ ప్లే అవుతాయి కనుక యూట్యూబ్ నుంచి అలాగే ప్రొడెక్ట్స్ ప్రమోషన్ వల్ల నెలకు అతడు 25 లక్షలు సంపాదిస్తున్నాడు. సంవత్సరానికి 3 కోట్ల ఆదాయం గడిస్తున్నాడు. రెండేళ్లల్లో సాధించిన విజయం అంటే ఆశ్చర్యమే.

# హైకోర్టు స్టే...

అమరావతి,ఫిబ్రవరి21: సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆ అభ్యర్థులను అనుమతించబోమని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలుత మంగళవారం విచారణ చేపట్టిన కోర్టు.. బుధవారానికి వాయిదా వేసింది. బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్‌పై బుధవారం స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. మంగళవారం జరిగిన విచారణలో ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్ టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని అభ్యర్థించారు. హాల్ టికెట్లను ఈనెల 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టి తాజా ఆదేశాలు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి విడుదలచేసిన ఏపీ డీఎస్సీ-2024కు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు 'స్టే' విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది బీఈడీ అభ్యర్థులు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు చెల్లింపు గడువు కూడా ఫిబ్రవరి 21తో ముగియనుంది, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉంది. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చిన నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టులకు దూరంగా పెట్టనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు ఫీజు రూ.750 చెల్లించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఫీజులను తిరిగి వాపసు చేయనుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేకపోయిన బీఈడీ అభ్యర్థులు ఇక దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేకుండా పోయింది. బుధవారం జరిగిన విచారణలో ఎస్‌జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్‌టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అభ్యర్థించారు. హాల్‌టికెట్లను ఫిబ్రవరి 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక బుధవారం విచారణ ప్రారంభంకాగానే.. స్టే విధిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ టెట్ స్కోర్ తాజా సమాచారాన్ని బుధవారం(ఫిబ్రవరి 21న) సాయంత్రంలోగా అప్‌డేట్ చేసుకునేందుకు గడువు ఇచ్చినట్లు గురుకుల పాఠశాలల నియామక బోర్డు ఫిబ్రవరి 20న ఒక ప్రకటనలో తెలిపింది. గడువు ముగిసిన తరువాత ఈ పోస్టులకు 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తామని వివరించింది. అనంతరం 4,020 పోస్టులకు ఎంపికైన వారి వివరాలను వెల్లడించనుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసేందుకు వెళ్లిన అభ్యర్థులు సర్వర్ సమస్య తలెత్తడంతో ఇంటర్నెట్ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగుస్తుండటంతో.. ఎక్కువ మంది ఫిబ్రవరి 20న దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో సర్వర్ సమస్య తలెత్తి వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. హడావుడిగా ప్రకటన చేయడం, షెడ్యూల్ ఇవ్వడంతోనే ఈ తరహా సమస్యలు వస్తున్నాయని అభ్యర్థులు పలువురు వాపోతున్నారు. దరఖాస్తుకు వారం మాత్రమే గడుగు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# పత్రికా ప్రతినిధులపై దాడి పిరికిపంద చర్య

కైకలూరు, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఏవి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కైకలూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే అనుబంధం) ఆధ్వర్యంలో ఇటీవల జర్నలిస్టులపై జరిగిన దాడులను అరికట్టాలని పాత్రికేయులు నల్ల రిబ్బన్లు ధరించి కైకలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ యస్ పోతురాజు కి మరియు టౌన్ పోలీస్ మరియు రురల్ సిఐ కృష్ణ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు.ర్యాలీలో జర్నలిస్టుల పై దాడులు నసించాలని,దాడులకు పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ కార్యకర్తలు మూకమ్మడిగా దాడికి పాల్పడ్డారని,అదేవిధంగా కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేసి మీడియా సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. అదే కర్నూలు జిల్లాలోని మద్దికెరలో వైసీపీ నాయకులు ఆంధ్రజ్యోతి విలేకరి కె వీరశేఖర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. అంతేకాకుండా ఏలూరుజిల్లా చింతలపూడిలో రా కదలిరా సభలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీడియా విలేకర్ల ఫోన్లు లాక్కొని బెదిరించడం మంచిది పద్ధతి కాదని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గోవ స్తంభంగా పిలువబడుతున్న మీడియాపై అప్రజాస్వామికంగా, అరాచకంగా దాడి చేసి తీవ్ర గాయాలపాలు చేశారు. పత్రికా ప్రతినిధులపై దాడి యావత్ పత్రికాస్వేచ్ఛకు తీవ్ర విఘాతంగా ఉంది. ఇది పిరికిపంద చర్య అని ఇలా అయితే ప్రజాసమస్యలు ఎత్తి చూపే జర్నలిస్టులు భవిష్యత్తులో కనుమరుగవుతారని పేర్కొన్నారు. ఇది సమాజానికి ఏమాత్రం హితం కాదని మీడియా ప్రతినిధుల పై మరియు ఈనాడు కార్యాలయంపై దాడికి పాల్పడ్డవారిపై పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్ది సురేష్, సామ్నా జిల్లా కార్యదర్శి కురెళ్ళ కిషోర్,కార్యవర్గ సభ్యులు నరహరిశెట్టి శ్యాంబాబు, విజయ్ కుమార్, ముదినేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ పాత్రికేయులు వి పౌల్ రాజు, శాంత రాజు,జి సర్వేశ్వరరావు, వై శ్రీనివాసరావు,అంబటి సత్యనారాయణ, కె శ్యాం సువర్ణ రాజు, బి సీతారామయ్య,నాగమల్లేశ్వరరావు, సంపత్,నిక్కు శంకర్,ఇక్బాల్, జి. దుర్గారావు, విజయ్,యమ్ తరుణ్, జే నాగరాజు,హరి, స్టాలిన్, పాండు,రాజేష్, రామకృష్ణ, కిషోర్, అనిల్,పేర్రాజు,భూషణం,వాసు,శ్రీనివాస్,శివ,చంద్ర శేఖర్,అబ్రహం,శ్రీనివాస్,సత్య నారాయణ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## పార్క్ స్థలం కబ్జాపై సిజెకు చిన్నారుల లేఖ

హైదరాబాద్,పార్క్ స్థలం కబ్జా చేశారంటూ తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. తాము ఆడుకునే పార్కు కబ్జాకు గురవుతుందంటూ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాశారు. మొత్తం 23 మంది చిన్నారులు ఈ లేఖ రాశారు.

# యధాతథంగా బస్ ఛార్జీలు

హైదరాబాద్,తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క – సారక్క జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది. మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈనెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించామని... ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ విషయంపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఆర్టీసీ 6000 ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు. మేడారం జాతరలో 51 బేస్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ఈ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉన్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా కాజీపేట నుంచి కూడా బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతరకు మహాలక్ష్మి స్కీమ్ అమల్లో ఉంటుందన్నారు.

# కానరాని పురోగతి

వరంగల్, గత ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరిసేలా చేసేందుకు పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టి విజయవంతంచేసిందని చెప్పుకుంటున్నా అందులో అంతా డొల్లే నని పరిస్థితులు సూచిస్తున్నాయి. ప్రచారంతో ఊదరగొట్టిన నేతలు గ్రామాలకు వెళితే సమస్యలు ఎలా ఉన్నాయో కనిపిస్తున్నాయి. ఎక్కడా పచ్చదనం, పరిశుభ్రత కానరావడం లేదు. అదే తరహాలో పట్టణ ప్రణాళిక అమలు చేయడంతో మంచి ఫలితాలు సాధించినట్లు డప్పు కొట్టుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కష్టపడడంతో మంచి ఫలితాలు వచ్చాయని అపో÷–పట్లో బాకా ఊదారు. అయితే ప్రజల్లో కూడా మనవాడ, మన గ్రామం అన్న భావన రావాలని, అప్పుడే ఫలితాలు ఉంటాయని తెలుసుకోవడం లేదు. ఇప్పటికే పలు విడతలుగా పల్లె,పట్టణ ప్రణాళిక ప్రకారం పనులు చేసి.. శాశ్వతంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించుకుంది. కానీ గ్రామాల కంటే ఎక్కువ ఆదాయం, ఎక్కువ నిధులు ఉండే మున్సిపాలిటీల్లో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు అనుకుంటే పట్టణాలు స్వచ్ఛతను సంతరించుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. పల్లెల్లో డంపింగ్‌యార్డులు, ఇంకుడు గుంతలు, శ్మశాన వాటికలు, డ్రెయినేజీలు శుభ్రం చేయడం, విద్యుత్ సమస్యలను పరిష్కరించడం, శిథిల భవనాలను కూల్చివేయడం, పాత బావులను పూడ్చివేయడం వంటి పనులు చేపట్టడం ప్రచారానికి మాత్రమే పరిమితం అయ్యింది. అవార్డులు రావడంతో ప్రస్తుతం గ్రామాలు సుందరంగా తయారవుతున్నాయని ప్రకటించు కున్నారు. పల్లెల మాదిరిగానే పట్టణాలను అభివృద్ధి చేసేందుకు పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క మున్సిపాలిటీలోనూ ప్రజలు విధిగా డస్ట్‌బిన్‌లలోనే చెత్త వేసేలా, చెత్తబండి వచ్చినప్పుడు అందులో వేయడం అలవాటుగా చేశామని అన్నారు. కానీ పల్లెలు, పట్టణాల్లో నేటికీ ప్లాస్టిక్ వినియోగంతో వీధులు కంపుకొడుతున్నాయి. గ్రామాలకు సక్రమంగా నిధులు కేటాయించక పోవడంతో పల్లెల్లో ప్రగతి పడకేసింది. మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు, వారి సంఖ్యనూ పెంచాలి. ఎప్పటికప్పుడు వారికి జీతాలు టంఛనుగా వచ్చే ఏర్పాటు చేయాలి. సానిటేషన్ విభాగం అధికారులు.. ప్రజాప్రతినిధులు సమస్యలు తెచ్చినప్పుడే కాకుండా మిగతా సమయాల్లోనూ వార్డుల పర్యటన చేయాలి. పట్టణాలకు నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. పట్టణాల్లో సరైన టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల నిత్యం ఇబ్బందులకు గురవుతుంటారు. పురుషులు ఎక్కడో ఒకచోట బహిరంగ మూత్ర విసర్జన చేస్తు న్నారు. మహిళల పరిస్థితి అయితే చాలా దారుణంగా ఉంటోంది. ఇంటి దగ్గరి నుంచి బయలుదేరి మళ్లీ ఇంటికి వెళ్లే వరకూ ఊపిరి బిగపట్టుకోవాల్సిన పరిస్థితి. పట్టణాల్లోని వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో కూడా ప్రస్తుతం ఎక్కడా టాయిలెట్స్ సౌకర్యం సరిగ్గా లేదు. వ్యాపార సముదాయాలు ఉన్నవారందరికీ నోటీసులు ఇచ్చి టాయిలెట్స్ నిర్మించుకునేలా వెసులుబాటు కల్పిం చాలి. అలాగే పే అండ్ యూజ్ పద్ధతిలో సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి. బ స్టాండ్‌లలో ప్రస్తుతం టాయిలెడ్స్ పూర్తిస్థాయిలో లేవు.. కొత్తగా టాయిలెట్స్ నిర్మించి.. వాటి నిర్వహణ చేసేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా జిల్లాకేంద్రాల్లో వెంటనే ఈ పనులు చేపట్టాలి. దీనివల్ల బహిరంగ మూత్ర విసర్జన తగ్గిపోతుంది. చెత్త శుద్ధి, డ్రెయినేజీలు శుభ్రం, బహిరంగ మూత్ర విసర్జనను తగ్గించడంతోపాటు మున్సిపాలిటీల్లో మరిన్ని సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. గ్రామాల్లో మాదిరిగానే విద్యుత్ సమస్యలు పట్టణాల్లోనూ అధికంగా ఉన్నాయి. కొత్త కాలనీలకు విద్యుత్‌లైన్ల ఏర్పాటు, కేబుల్ తీగలు చుట్టుకుని ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, వేలాడుతున్న తీగలు, దారికి అడ్డంగా ఉన్న స్తంభాలు, ఒకేలైన్‌లో లేని స్తంభాలను సరిచేయాల్సి ఉంటుంది. అలాగే రోడ్ల విస్తరణ జరిగే వరకు ఇప్పటికే ఖాళీ చేసిన శిథిల భవనాలను తొలగించాల్సి ఉంది. పట్టణాల్లో బహిరంగ జంతువధను నిషేధించి..వధశాలల్లోనే వధించేలా ఏర్పాట్లు చేయాలి. కొన్నిచోట్ల కబేళాలు ఉన్నా పలుచోట్ల బహిరంగ వధ కొనసాగు తూనే ఉంది. బజార్లలోనే మాంసం అమ్మకాలు సాగుతున్నాయి. వీటిని సరిదిద్ది సకాలంలో నిధులు విడుదల చేసి, ప్రజాప్రతినిధులను బాధ్యులను చేస్తే తప్ప మార్పులు రావు.

# రక్తసిక్తంగా మారుతున్న రహదారులు

నెల్లూరు, జిల్లాలోని రహదారులు ప్రమాద కేంద్రాలుగా మారడంతో రోజుకు రెండు నుంచి మూడుకుపైగానే ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై నిబంధనలు పాటించే వాహన దారులు కనిపించడం లేదు. నిబంధనల అమలులో వాహనదారులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎంతో మంది క్షతగాత్రులు అవుతుండగా సగటున రోజుకి ఒకరైనా ప్రాణాలు విడుస్తున్నారు. అతివేగం, నిద్రమత్తు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మరోవైపు రోడ్ల పక్కన విచ్చలవిడిగా వాహనాలు ఆపుతుండటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి నివారణకు పోలీసు శాఖ, రవాణా శాఖలతోపాటు మరి కొన్ని శాఖలు చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఎవరికి వారుగా మిన్నకుండిపోతున్నారు. రోడ్డు పక్కనే వాహనాలు నిలుపుదలను అరికట్టడంలో అధికారులు నిత్యం విఫలమవుతూనే ఉన్నారు. దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే లారీలు, వాహనాల నిలుపుదల కోసం జిల్లాలో ఐదు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ వాహనాలు ఆపడం, డ్రైవర్లు స్నానం చేసేందుకు, వంటలు వండుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కావలి నుంచి తడ వరకు ఈ ప్రాంతాలు ఉన్నా ఇక్కడ నిలిపే వారి సంఖ్య అతి తక్కువగానే ఉంటోంది. మద్యం దుకాణాలు, దాబా హోటళ్ల వద్ద గంటల తరబడి వాహనాలు ఆపుతున్నారు. దీంతో ఈ వాహనాల ద్వారానే ప్రమాదాల సంఖ్య అధికంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కలిసి పని చేయాల్సిన పలు

# బిజెపికి చెంపపెట్టు...

న్యూఢిల్లీ,విపక్షాలను వెంటాడి వేధిస్తున్న బిజెపికి దేశంలో సుప్రీం కోర్టు చెంప చెళ్ళుమనిపించే సంచలన తీర్పు ఇచ్చింది. ఇది న్యాయ, కార్యనిర్వాహక శాఖల చరిత్రలోనే అసాధారణమైనదని మేధావి వర్గాలు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కాకుండా స్థానిక సంస్థలను కూడా వదలకుండా బిజెపి అడ్డదారుల్లో అధికారాన్ని చేజిక్కించుకునే అక్రమ ప్రక్రియకు సుప్రీం కోర్టు తన తీర్పుతో 'చెక్' పెట్టింది. చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో మెజారిటీని తలకిందులు చేసి అధికారాన్ని కైవసం చేసుకున్న బిజెపి అడ్డదారిని ఆధారాలతో సహా అత్యున్నత న్యాయస్థానం రుజువు చేసి ఆప్ కౌన్సిలర్‌ను మేయర్‌గా ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని కాపాడామని సగర్వంగా ప్రకటించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు దేశ సర్వోన్నత న్యాయస్థానం అందించిన శుభవార్త ఇది. చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికకు సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టు మంగళవారం ఈ సంచలన తీర్పు వెలువరించింది.మేయర్ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌ను విజేతగా ప్రకటించారు. సుప్రీం కోర్టు తీర్పు ద్వారా ఆప్‌కు నైతిక విజయం లభించలేదు, ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి షాక్ తగిలింది. చండీగఢ్ మేయర్ ఎన్నిక వ్యవహారం ఆప్, బిజెపి మధ్య తీవ్ర రాజకీయ, న్యాయ వివాదానికి దారి తీసింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం (16) లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి కావలసిన కౌన్సిలర్ల బలం (20) కాంగ్రెస్ మద్దతు కూడా ఉన్న ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్ పరాజయం పొందారు. ఆ ఫలితంపై ఆప్‌తో పాటు కాంగ్రెస్ వెంటనే విమర్శనాస్త్రాలు సంధించాయి. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి, వాటిలో కొన్నింటిని చెల్లించకుండా ఆరోపించాయి.కానీ మేయర్ ఎన్నికలో తప్పు ఏమీ జరగలేదని బిజెపి వాదించింది. ఆప్ కౌన్సిలర్లు ఎనిమిది వేసిన బ్యాలెట్ పత్రాలను సరైన కారణం లేకుండా 'చెల్లుబాటు కానివిగా' ప్రకటించిన అనంతరం బిజెపి అభ్యర్థి మనోజ్ సోంకర్ నాలుగు ఓట్ల తేడాతో మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం




కోర్టు ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఎన్నికల్లో అక్రమాలు జరిగినా ఆరోపణతో దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఈ ఎన్నిక చెల్లుబాటు కాదని వ్యాఖ్యానించింది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహరించిన తీరును బెంచ్ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ తమ వద్దకు విచారణకు రాగా మేయర్ ఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారి చర్య వల్ల చెల్లుబాటు కానీ ఎనిమిది బ్యాలట్ పత్రాలను మంగళవారం ఉదయం 10.30 గంటలకు సుప్రీం కోర్టుకు సమర్పించాలని సిజెఐ డివై చంద్రచూడ్ సోమవారం సాయంత్రం జరిగింది. తదనుగుణంగా మంగళవారం ఉదయం బెంచ్‌కు ఆ బ్యాలట్ పత్రాలు ఏర్పాటు. రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తు పెట్టిన బ్యాలట్ పత్రాలను బెంచ్ పరిశీలించారు. 'ఈ బ్యాలట్ పత్రాలు పాడైపోయినవని మీరు చెప్పారు. అది ఎక్కడో చూపించగలరా' అని మసీహ్‌ను బెంచ్ ప్రశ్నించింది. 'అవి ఆప్ అభ్యర్థి పేరుతో వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఈ అధికారి గీత గీశారు' అని సిజెఐ వెల్లడించడమే కాకుండా వాటిని కోర్టులో రెండు పక్షాల న్యాయవాదులకు చూపించారు. అదే విధంగా వోట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వీడియోను మరొకసారి వీక్షించారు. తదనంతరం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది.

# భక్తి పారిశ్రామికవాడగా అయోధ్య!



న్యూఢిల్లీ,నెపోలియన్ సైన్యాన్ని రష్యా నుంచి మొదటి అలెగ్జాండర్ జార్ చక్రవర్తి 1812లో తరిమి వేశాడు. ఈ విజయం సాధించినందుకు కృతజ్ఞతగా క్రీస్తుకు మాస్కోలో గొప్ప దేవాలయాన్ని నిర్మించాలని భావించాడు. రక్షకుడైన క్రీస్తుకు మహత్తరమైన దేవాలయాన్ని నిర్మించాక రష్యా ప్రజలకు అది మూడవ రోవ్ నగరంలా తయారైందని పాస్కోవ్ అనే సాధు రచయిత రాశాడు. ఈ పవిత్రమైన దేవాలయాన్ని పూర్తి చేయడానికి 45 సంవత్సరాలు పట్టింది. మూడవ అలెగ్జాండర్ జార్ చక్రవర్తి కాలంలో 1883 మేలో దాన్ని పవిత్రం చేశారు. కళాత్మకంగా చూస్తే ఇదొక మహత్తర 'దివ్య భవ్యమైన' ఆలయం. ముప్పై అంతస్తుల ఎత్తైన శిఖరం పైన సుందరమైన చిత్రాలను చిత్రించారు. దీనికి అమర్చిన గంట 24 టన్నుల బరువు ఉంటుంది. దీనికి 422 కిలోల బంగారాన్ని ఉపయోగించారు.లోపల ఆలయం వెండి, బంగారంతో పాటు, రత్నాలను పొదిగి నగిషీలు చెక్కారు. రష్యాలో బోల్షివిక్ విప్లవం 1917లో విజయవంతం కావడంతో జార్ చక్రవర్తి, ఆయన కుటుంబ సభ్యులు అజ్ఞాతంలో కెళ్ళిపోయి, అక్కడ హత్యకు ప్రయత్నించారు. రష్యాలో సర్వాధికారాలు గల నాయకుడిగా ఏర్పడిన స్టాలిన్ ఈ ఆలయం నామరూపాలు లేకుండా నిర్దేశించాడు. రాత్రికి రాత్రి ఈ ఆలయం హద్దులు చెరిగిపోయి, చుట్టూ ముళ్ళ కంచె ఏర్పడింది. ఆలయం విధ్వంసం తరువాత అబ్బురపరిచే ఆలయం కాస్తా అదృశ్యమైపోయి, శకలాలు మాత్రం మిగిలాయి. ఆ ఆలయ గోడలకున్న వెండి, బంగారం, వెల్వెట్ వస్త్రాలు, రత్నాలన్నీ ముందుగానే తొలగించారు. ఆలయాన్ని నిర్మించడం, కొంత కాలానికి అది నేలమట్టం కావడం లేదు, చాలా కాలానికి దాన్ని పునర్నిర్మించడం అనేది ప్రపంచంలో జరిగిన సుదీర్ఘ చరిత్ర.తాజాగా అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణం కూడా ఈ సుదీర్ఘ కాలచక్రంలో అలాంటిదే. రాముడు కంటే ముందున్న చరిత్ర గురించి చాలా కొద్ది మందికే తెలుసు. అధర్వణ వేదంలోని రెండవ అయోధ్యకు సాకేత అనే బౌద్ధానికి పేరుండేదని స్పష్టంగా ఉంది. 'స్వయంమగత, స్వయంమగత సాకేత ఇతి ఉచ్ఛయతే' అని అధర్వణ వేదంలో ఉంది.బౌద్ధగ్రంథం ద్వివాదం కూడా దీన్ని ధ్రువీకరిస్తూ సాకేత నగరం తనను తాను సృష్టించుకున్నదని చెపుతుంది. సీతాదేవి శాపంతో భూమిలోకి కూరుకుపోయిన ఈ నగరాన్ని దశరథ మహారాజు నిర్మించిన పురాతన జానపదుల కథలు చెపుతున్నాయి. చాలా శతాబ్దాల తరువాత విక్రమాదిత్యుడికి దేవత కలలో కనిపించి, భూమిలో కూరుకుపోయిన అయోధ్య నగరాన్ని వెలికి తీయమని కోరిందట. దాంతో ఆ రాజు భూమిని తవ్వి ఆ నగరాన్ని వెలికి తీశాడు.ఉత్తర భారత దేశంలో 14వ శతాబ్దంలో భక్తిఉద్యమం మొదలైనప్పుడు రాముడు, అయోధ్య అనేవి ప్రసిద్ధి పొందాయి. వైష్ణవ మతానికి చెందిన రామానంద్ వర్గం కానీ, రాముడి గురించిన కీర్తనలతో ప్రసిద్ధి చెందిన తులసీదాస్ కానీ అయోధ్యకు చెందిన రాముడు మానవ రూపంలో ఉన్న భగవంతుడిని (మాయ మనుష్యం హరి) చిత్రించి ఆరాధించారు. ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 22న అయోధ్యలో బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించడం కూడా దాని లోపలికి చేసిన ప్రయాణమే. ఈ విగ్రహం స్థాపించిన ప్రాంతం పవిత్రమైందని చెప్పడానికి చాలా తెలివిగా ప్రచారం చేయడం అవసరం. దీంతో రాముడిపైన ఆరాధన సాగుతోంది. రాముడి దూత హనుమంతుడికి కూడా ప్రాధాన్యత ఏర్పడింది, 18వ శతాబ్దం వచ్చేసరికి క్రమంగా దెబ్బతింటున్న ఢిల్లీ చక్రవర్తికి, అవద్ దర్బార్‌కు, తూర్పు ఇండియా కంపెనీ ప్రతినిధులకు ఇదొక సమావేశ స్థలమైపోయింది.ఏళ్ళ తరబడి సాయుధ సాధువులు, కిరాయి సైనికులతో వీరు అధికారాన్ని పాలు పంచుకుంటున్నారు. బాబర్ విజయాలకు చిహ్నంగా ఆయన సైన్యాధికారి మీర్ బకి అయోధ్యలో ఉన్న ఆలయాన్ని కూలగొట్టి మసీదు నిర్మించాడు. అది రాముడి జన్మస్థలమని, 1992లో ఆ మసీదును కూలగొట్టడంతో ఉత్తరప్రదేశ్‌లో అది రాజకీయాలకు కేంద్రమైంది. పార్లమెంటుకు 2019 లో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో అయోధ్యలో రాముడికి భవ్య, నవ్య, దివ్య మందిరాన్ని నిర్మించాలని, ఆ దారిలో హిందుత్వ రాజ్యాన్ని ఏర్పాటు చేసే దిశగా అధికార పార్టీ అడుగులు పడుతున్నాయి. ఆలయ నిర్మాణానికి అవసరమైన న్యాయ సంబంధ అనుమతులు కూడా లభించాయి. ఆలయ నిర్మాణం వేగం పుంజుకుని, 2024 పార్లమెంటు ఎన్నికలకు కొద్ది నెలల ముందు ప్రారంభానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయ సహకారాలతో సంఘ్ పరివార్ బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపనతో 500 సంవత్సరాల తరువాత రాముడు తన స్థానానికి చేరుకున్నాడని ప్రచారం చేశారు. శంఖారావాలు మోగుతుంటే, వేలాది గొంతులు భజన చేస్తుంటే, భారత దేశానికి భవిష్యత్తు హిందుత్వమేనని, దేశ విదేశాల నుంచి వచ్చిన హిందువులు భావించారు. విదేశాల్లో హిందువులు హిందు మతాన్నే గుర్తించారు. దీంతో అయోధ్యలో అనివార్యంగా పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామికవేత్తలకు అవకాశాలు ఏర్పడటం,ఉపాధి లభించడం కాకుండా, అయోధ్య పర్యాటక పరిశ్రమగా తయారైంది. ఈ పనులను చూసిన ఉత్తరాఖండ్‌కు చెందిన వారు దీన్ని దేవభూమిగా అభివర్ణించారు. అయోధ్యకు అంతకు ముందు కూడా భక్తులు వచ్చేవాళ్ళు కానీ, వాళ్ళంతా చాలా తక్కువ డబ్బు ఖర్చుపెట్టుకునే సాధారణ పల్లె ప్రజలు, వృద్ధులు. నవ యవ్వనులైన ఈ కొత్త పర్యాటకులంతా ఏడాది పొడవునా వస్తుంటారు. వాళ్ళకు ఎక్కడా ధర్మశాలలు కానీ, అద్దెకిచ్చే మంచాలు కానీ, పందిళ్ళు కానీ కనిపించవు. యాత్రికులు ముందుగా ఆన్‌లైన్‌లో బుక్ అక్కడ హెూటల్ గదులు, ఫుడ్‌కోర్టుల ఫోటోలు దారి పొడవునా కనిపిస్తాయి. ఉత్తరాఖండ్‌లో ఫలితం స్పష్టంగా కనిపించింది. పెద్ద సంఖ్యలో యాత్రికుల గుంపు గంగోత్రి, యమునోత్రి, వెనక్కి తగ్గుతున్న ఈ హిమానదాలలో ప్రయాణిస్తున్నారు. విశాలం చేసిన ఆర్డియన్లు, రుతుపవనాలప్పుడు ప్రత్యక్షమయ్యే అద్భుతమైన ప్రకృతిలు మాత్రం కనిపిస్తున్నాయి. హిమాలయ ప్రాంతంలో అంతా మంచు పలుచబడిపోయింది. కాబట్టి అయోధ్యను దర్శించండి. అయోధ్యను ఇప్పుడు దర్శించకపోతే ఈ ప్రాంత మనోహరమైన రూపాన్ని ఇక చూడలేరు. ఎందుకంటే, భవిష్యత్తులో పెద్ద ఆకాశ హర్మ్యాలతో, మితిమీరిన పెద్ద రద్దీతో, వాహనాల రద్దీలో ఇరుక్కుపోతూ పారిశ్రామిక నగరంగా దర్శనమిస్తుంది.ఇది అందరికీ తెలసిందే. భూమి వేడెక్కుతోందన్న వాస్తవాన్ని తిరస్కరించలేని నిస్సహాయతకు సాక్ష్యంగా ఇంకా మనం ఉన్నాం.

# తండ్రి కొడుకులకు ఉరిశిక్ష..తల్లికి యావజ్జీవ శిక్ష

కర్నూలు,కర్నూలు జిల్లాలో సంచలనం సృష్టించిన కేసులో చారిత్రాత్మక తీర్పు వెలువడింది. ఓ కేసులో తండ్రి కొడుకులకు ఉరిశిక్షతో పాటు తల్లికి యావజ్జీవ శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. కర్నూలు నాలుగో అదనపు జిల్లా కోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. గత ఏడాది మార్చి నెలలో పెళ్లయిన 14 రోజులకే నవ వధువును అనుమానంతో కడతేర్చిన అత్తింటికి వారికి కఠిన శిక్ష విధించింది కర్నూలు కోర్టు. ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు రుజువు కావడంతో భార్య, అత్తను చంపి మామను తీవ్రంగా గాయపరిచిన కేసులో ఇద్దరికీ ఉరిశిక్ష, ఒకరికి జీవిత ఖైదు విధిస్తూ కర్నూలు నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి బుధవారం తీర్పు వెలువరించారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలముని నగర్‌కు చెందిన శ్రావణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రం వనపర్తికి చెందిన రుక్మిణిని వివాహం చేసుకున్నాడు. పెళ్లయిన 14 రోజులకే ఆమె పాలిట అనుమానం పెనుభూతమైంది. అప్పటి నుంచి వేధింపులకు పాల్పడ్డాడు శ్రవణ్ కుమార్. రుక్మిణికి చిత్రవధ చూపించాడు. అంతేకాదు తల్లిదండ్రులతో కలిసి రుక్మిణితో పాటు ఆమె తల్లి రమాదేవిని అత్యంత కిరాతకంగా హతమార్చాడు శ్రవణ్ కుమార్. అడ్డొచ్చిన రుక్మిణి తండ్రి వెంకటేశ్‌ని దారుణంగా గాయపరిచాడు. ఈ ఘటనపై కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పట్లో కేసు నమోదైంది. విచారణ చేపట్టిన కర్నూలు పోలీసులు.. నిందితులపై అభియోగ పత్రం కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో కేవలం సంఘటన జరిగిన 13నెల లోపల విచారణ పూర్తి చేసింది కోర్టు. నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సంచలనాత్మకమైన తీర్పు చెప్పారు. శ్రవణ్ కుమార్‌తో పాటు అతని తండ్రికి ఉరి శిక్ష ఖరారు చేసింది కోర్టు. ఈ దారుణంలో పాలుపంచుకున్న శ్రావణ్ తల్లికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది కర్నూలు కోర్టు. కోర్టు తీర్పు పట్ల రుక్మిణి కుటుంబసభ్యులతో పాటు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# దేవాలయ భూములు హాంఫట్

జనగామ/సూర్యాపేట, పలు జిల్లాల్లో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. జనగామ, సూర్యపేట జిల్లాల్లో దేవాదాయ భూములు ఆక్రమణపై మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. గత ప్రభుత్వం ఆక్రమణలపై పెద్దగా పట్టించుకోలేదని అంటున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట శ్రీచెన్నకేశవస్వామి భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఇక్కడి భూస్వాములు వాటిని తమపేర పట్టాలు చేయించుకున్నారు. వీటిపై పలుమార్లు వార్తలు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందుతున్నారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందుతున్నారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు.ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూములను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుతేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. వీటిని స్వాధీనం చేసుకుని ఆలయాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

# ఇదే కాంగ్రెస్ లక్ష్యం!

అమరావతి,ఈ సారి న్నికలలో ఎలాగైనా సరే ఏపీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన రెండు ఎన్నికలలోనూ కాంగ్రెస్ కనీసం బోణీ కూడా కొట్టలేదు. సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న ఆ పార్టీ.. గత రెండు అసెంబ్లీలలోనూ జీరో స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే ఈ సారి ఎలాగైనా సరే అసెంబ్లీలో కాలుపెట్టాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పావులు కదుపుతోంది. టార్గెట్ 20 స్థానాలు అంటూ పట్టుదలగా అడుగులు వేస్తున్నారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ లక్ష్యంతో రంగంలోకి దిగిపోయిన వైఎస్ షర్మిల.. కుమారుడి పెళ్లి పనుల్లో ఒక వైపు ఉంటూనే.. రాష్ట్రమంతా ఇప్పటికే ఓ సారి సుడిగాలిలా చుట్టేశారు.ఇప్పుడు కుమారుడి పెళ్లి వేడుక కూడా పూర్తి అయిపోవడంతో ఇక ఆమె అవిశ్రాంతంగా ప్రచార పర్వంలో పాల్గొననున్నారు. ముఖ్యంగా దళిత–మైనారిటీల్లో ఆమెకు వస్తున్న మంచి స్పందన వస్తే కాంగ్రెస్ కేడర్‌లో కూడా జోష్ పెరిగింది. విభజన తర్వాత ఏపీలో.. ఉనికి మాత్రం మిగిలిపోయిన కాంగ్రెస్‌కు జవజీవాలు తీసుకొచ్చేందుకు ఉన్న ఏ అవకాశన్నీ పార్టీ హై కమాండ్ వదలడం లేదు. ఏపీసీసీ అధ్యక్షురాలుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ కుమార్తె షర్మిలారెడ్డికి బాధ్యతలు అప్పగించడం కూడా కాంగ్రెస్ వ్యూహంలో భాగమే అంటారు. రాష్ట్ర విభజన తరువాత అప్పటి వరకూ కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉన్న దళిత–మైనారిటీలు వైసీపీకి మళ్లాయి. షర్మిల పార్టీ రాష్ట్ర పగ్గాలు స్వీకరించిన తరువాత ఆ ఓటు బ్యాంకు మళ్లీ కాంగ్రెస్ వైపు అవకాశాలున్నాయని కాంగ్రెస్ గట్టిగా నిలదీస్తోంది. రాష్ట్ర విభజన తరువాత స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ నేతలు షర్మిల పార్టీ రాష్ట్ర పగ్గాలు స్వీకరించిన అనంతరం తిరిగి మారారని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అంతే కాకుండా ఏపీ పీసీసీ పగ్గాలు షర్మిల అందుకున్న తరువాత మీడియా కూడా కాంగ్రెస్ పార్టీకి ఒకింత ప్రాధాన్యత ఇస్తున్న వాతావరణం. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీపై షర్మిల విరుచుకుపడుతున్న తీరు జనాలను కూడా ఆకర్షిస్తోంది. ముఖ్యంగా సొంత అన్న, ఏపీ సీఎం జగన్ పై షర్మిల సూటిగా, నిర్మొహమాటంగా చేస్తున్న విమర్శలు ఇప్పటికే జగన్ పాలనపై విసుగెత్తి ఉన్న ప్రజలకు అండగా నిలుస్తున్నాయి.ఎస్సీ ఎస్టీలపై షర్మిల సీరియస్ గా దృష్టి సారించడంతో ఈ సారి ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలున్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే సమయంలో అన్నకే కాదు, తనకూ సొంత జిల్లా అయిన కడపపై కూడా షర్మిల దృష్టి సారించారు. సొంత బాబాయ్ వివేకా హత్య కేసు విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరును, ఆ హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ అవినాష్ రెడ్డిని కాపాడేందుకు మొత్తం అధికారన్నంతా జగన్ వైనాన్ని ఎండగట్టేలో వివేకా కుమార్తె డాక్టర్ సునీతను కాంగ్రెస్ గూటికి చేర్చుకుని కడప పార్లమెంటు నియోజకవర్గం నుంచి బరిలోకి దింపేలా షర్మిల వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు జగన్ కడప కోట బద్దలయ్యే అవకాశాలు ఉన్నాయి. చెప్పారు. అంతే కాకుండా వైసీపీలోని అసంతృప్త నేతలు, టికెట్ దక్కని వారికి 'చేయి' అందించి వైసీపీని దెబ్బకొట్టేందుకు కూడా షర్మిల వ్యూహ రచన జరుగుతోందని అంటున్నారు. అయితే షర్మిల ఏపీసీసీ పగ్గాలు అందుకున్న తరువాత కాంగ్రెస్ లో గతంలో నిస్తేజం పోయి జోష్ కనిసిస్తున్నా.. షర్మిల ఒంటరి పోరు ఒక్కటే కాంగ్రెస్ ను లక్ష్యానికి చేరుకునేలా చేసే అవకాశం లేదన్న పరిశీలకుల విశ్లేషణల నేపథ్యంలో

# జాతీయ రాజకీయాలపై అనాసక్తి



అమరావతి, దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా ఆందోళనలు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా ఎపిలో మాత్రం ఎక్కడా సందడి కానరావడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఉనికి నామమాత్రమే అయినప్పటికీ కేంద్రంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వ సహకారాన్ని అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతలు నాయకులు కోరుకుంటున్నారు. కేసుల నుంచి బయటపడటానికి జగన్‌రెడ్డికి కేంద్రం అండ అవసరం. అందుకే ఆయన కేంద్రంతో పోరాడే స్థితిలో లేరని విమర్శలు ఉన్నాయి. గత నాలుగున్నరేళ్ల కాలంలో ఎక్కడా ఆయన కేంద్రంతో తగవు పడలేదు. ఏకకాలంలో జగన్‌రెడ్డితో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పోరాడే పరిస్థితుల్లో చంద్రబాబు లేరు. గత ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీపైకి వ్యతిరేకంగా వెళ్లి ప్రస్తుత దుస్థితి కొనితెచ్చుకున్నామని తెలుగుదేశం నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఈ కారణంగా బీజేపీ అనుకూల, వ్యతిరేక వైఖరి విషయంలో చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రధాన ప్రత్యర్థి జగన్‌రెడ్డిని వదిలేసి బీజేపీతో యుద్ధం చేయడం వల్ల తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చిందని చంద్రబాబు మదనపడుతున్నట్లు పార్టీ ఆంతరంగికులు చర్చించుకుంటున్నారు. జాతీయ రాజకీయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇక్కడ దెబ్బతినడం చంద్రబాబుకు ఇష్టం లేదు. జగన్ పాలసీ కూడా ఇలాగా ఉంది. అందుకే చంద్రబాబు, జగన్ ఇద్దరూ జాతీయ రాజకీయాల వైపు చూడడం లేదు. ఇదే కోవలో జాతీయ రాజకీయాల ఊసెత్తకుండా ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ నిశ్చింతగా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇప్పటికే ఎపిలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసులో అధికార వైసిపి, విపక్ష టిడిపిల మధ్యపరస్పర ఆరోపణలు వస్తున్నాయి. సీబీఐ ఎట్టకేలకు చార్జిషీటు దాఖలు చేసింది. సీబీఐ చార్జిషీటుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటిస్తూనే వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని అధికారపార్టీ వారు విమర్శలు చేస్తున్నారు. మరోవైపు రఘురామరాజు జగన్‌కు బెయిలు రద్దు చేయాలని వేసిన పిటిషన్‌పై విచారణ సాగుతోంది. మొత్తంగా ఎపిలో రాజకీయనేతలు జాతీయరాజకీయాలపై ఆసక్తిగా లేరనేచెప్పవచ్చు. కాంగ్రెస్,కమ్యూనిస్టులు కూడా స్థానిక సమస్యలపైనే ప్రధానంగా పోరాడుతున్నారు.

# తెలంగాణ హాట్ సీట్ లో అగ్రనేత కాదు.. మంత్రి సోదరుడు పోటీ?

హైదరాబాద్, ఉమ్మడి రాష్ట్రంలో కానీ.. తెలంగాణ ఏర్పాటయ్యాక కానీ.. ఆ జిల్లా రాజకీయాలు వేరు. మిగిలిన రాష్ట్రమంతా ఒక పార్టీ గాలి వీస్తే.. ఆ జిల్లాలో మాత్రం వేరే పార్టీ ప్రభావం ఉంటుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో దీనికి భిన్నమైన ఫలితం వచ్చింది. మరోవైపు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పటి నుంచి అక్కడి ఎంపీ సీటు అత్యంత భిన్నమైనది. ఎక్కడినుంచి వచ్చిన నాయకులనైనా ఆదరించే లక్షణం ఆ జిల్లా ప్రజలది. తెలంగాణ వచ్చిన తొలి సందర్భంలో 2014లో జరిగిన ఎన్నికల్లోనూ విలక్షణ తీర్పునిచ్చిన ప్రత్యేకత ఆ సీటుకు సొంతం.

వచ్చే లోక్ సభ ఎన్నికల్లోనూ తన విశిష్టత నిలబడనుంది. అగ్ర నేత కాదు.. ఆయన ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి గతంలో నాదెండ్ల భాస్కరరావు, పీవీ రంగయ్యనాయుడు, రేణుకాచౌదరి వంటి దిగ్గజ నాయకులు ప్రముఖులు. వీరంతా స్థానికేతరులే కావడం లేదు. వీరికిముందు జలగం వెంగళరావు, ఆయన సోదరుడు కొండలరావు సైతం ఇక్కడినుంచి గెలిచారు. వీరూ దశాబ్దాల కింద ఖమ్మం జిల్లాకు వలస వచ్చినవారే. వెంగళరావు ఉమ్మడి ఏపీకి సీఎం కూడా అవడం విశేషం. ఇక పీవీ రంగయ్య నాయుడు, రేణుకా చౌదరి కూడా కేంద్ర మంత్రులుగా పనిచేశారు. అంతటి ప్రాధాన్యం ఉన్న సీటు నుంచి 2014లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించి సంచలనం రేపారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆ తర్వాత పరిణామాల్లో ఆయన బీఆర్ఎస్ లో చేరారు. కానీ, 2019లో టికెట్ దక్కలేదు. ఆ ఉక్కపోతను తట్టుకోలేక.. మళ్లీ టికెట్ వస్తుందా? రాదా? అనే సందేహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంత్రి కూడా అయ్యారు..ఖమ్మం లోక్ సభ స్థానం ఈసారి హాట్ హాట్ గా మారింది.



నిజానికి మొన్నటివరకు ఇక్కడినుంచి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే, ఆమె ప్రత్యక్ష ఎన్నికల రంగం నుంచి తప్పుకొంటూ రాజ్య సభకు వెళ్లారు. అదే సమయంలో ఖమ్మం మాజీ ఎంపీ రేణుకా చౌదరి కూడా రాజ్య సభకు ఎంపికయ్యారు. దీంతో ఖమ్మంలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే ప్రశ్న తలెత్తుతోంది. దీనికి సమాధానంగా ఓ మంత్రి సోదరుడి పేరు చెబుతున్నారు. కీలకమైన మరో తనవారికే కూడా పోటీ మంత్రి పడుతున్నప్పటికీ.. మరో మంత్రి సోదరుడికే ఎక్కువ ఛాన్స్‌లు లభించినట్లు సమాచారం. అందులోనూ ఈ మంత్రి సీఎం రేవంత్ కు అత్యంత సన్నిహితులు. అటు పార్టీపరంగానూ మంచి పనితీరు చూపారు. వ్యక్తిగతంగానూ మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఆయన సోదరుడికి టికెట్ ఖాయం అంటున్నారు.


# గృహిణిని తక్కువగా చేయరాదు

న్యూఢిల్లీ,:ఇంటిపని, వంటపని చేస్తూ సమయానికి కుటుంబానికి ఏం కావాలో అది అందిస్తూ చక్కగా ఇంటిని నిర్వహించే భార్య సేవలు వెలకట్టలేనివని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆమె సేవలను డబ్బు కోణంలో చూడడం తగదని పేర్కొంది. ఓ యాక్సిడెంట్ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2006లో ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి బీమా సౌకర్యం లేకపోవడంతో వాహన యజమాని ఆమెకు పరిహారం చెల్లించాల్సి వచ్చింది. కేసును విచారించిన మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మృతురాలి కుటుంబానికి రెండున్నర లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే, ఆ మొత్తాన్ని పెంచాలని కోరుతూ బాధిత కుటుంబం ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను హైకోర్టు 2017లో కొట్టివేసింది. మహిళ గృహిణి కాబట్టి ఆమె ఆదాయం పరిమితమని, కాబట్టి ఆమెకు ఇవ్వాల్సిన పరిహారం ఫిక్స్‌డ్‌గా ఉంటుందని, కనీస ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని పరిహారం చెల్లించడం సబబేనని తేల్చి చెప్పింది. హైకోర్టును తీర్పును బాధిత కుటుంబం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. తాజాగా ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్



కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం బాధిత కుటుంబానికి అనుకూలంగా తీర్పు చెప్పింది. గృహిణి సేవలను తక్కువగా అంచనా వేయడం సరికాదని, ఒకదాని తర్వాత ఒకటిగా ఇంటి పనులు చక్కబెట్టే ఆమె సేవలను ఆర్థిక కోణంలో చూడటం తగదని, ఇంట్లో సంపాదించే వ్యక్తికి ఆమె ఏమీ తక్కువ కాదని పేర్కొంది.

# పాదర్శకంగా ఎన్నికలు జరగాలి




అమరావతి, దేశవ్యాప్తంగా త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా ఈసీ అధికారులు పర్యటిస్తుండగా ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ ఎన్నికలు కూడా ఉండటంతో మరింత ఫోకస్ పెట్టారు. ఇప్పటికే రెండుసార్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్ల గురించి కలెక్టర్లు, ఎస్పీలతో కీలక సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పాదర్శకంగా ఎన్నికలు జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో సమస్యాత్మక ప్రాంతాలు,పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు,అక్రమ మద్యం,నగదు సరఫరాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేశారు%ఞా%చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కూడా రాష్ట్రంలో అధికారులతో సమావేశం తర్వాత ఎన్నికల ఏర్పాట్లపై మీడియా సమావేశం కూడా ఏర్పాటు చేసారు..ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి కూడా అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు చేస్తున్నారు. వచ్చే నెల 9 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందనే సమాచారంతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మరింత వేగంగా ముందుకెళ్తున్నారు. తాజాగా మరోసారి అమరావతికి వచ్చారు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు. కీలక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎన్నికల కోసం అన్ని రాష్ట్రాల పర్యటనలు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మరోసారి అమరావతి వచ్చారు. త్వరలో జరుగనున్న సార్వత్రికల ప్రక్రియలో భాగంగా క్రమబద్ధమైన ఓటర్ల అవగాహన, ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలు(స్వీప్)అమలుకై జిల్లాల స్వీప్ నోడల్ అధికారులతో ఈసీఐ స్వీప్ అధికారులు చర్చించారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మీరా నేతృత్వంలో లవ్ కుష్ యాదవ్, రాహుల్ కుమార్ లు అమరావతి సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర అదనపు ఎన్నికల ప్రధానాధికారి ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన స్వీప్ నోడల్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాల వారీగా స్వీప్ కార్యక్రమాలపై చర్చించారు. ప్రతి పౌరునికి, ఓటరుకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు, వారి సమాచార భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అందుబాటులో ఉన్న వివిధ ఆన్ లైన్, ఆఫ్ లైన్ మాధ్యమాల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో కేవలం ఓటు వేయడమే ఓటర్ బాధ్యత కాదని, పారదర్శకంగా ఎన్నికలు జరగడంలో ఓటర్లు కూడా ప్రముఖపాత్ర వహించేలా చూడాలని స్వీప్ నోడల్ అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి ఓటర్లలో స్వీప్ ద్వారా అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే తుది ఓటర్ జాబితా విడుదలయినప్పటికీ ఓటర్ జాబితాలో మార్పులు-చేర్పులు, వివరాలు మార్చుకోవడానికి కూడా అవకాశం ఉంది. కాబట్టి ఆయా అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించచారు. జిల్లాల వారీగా స్వీప్ నోడల్ అధికారులు తీసుకుంటున్న చర్యలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు అడిగి తెలుసుకున్నారు.

# ఉద్యమం..ఉద్రిక్తత...



చండీగఢ్ : తమ తీరని డిమాండ్ల సాధన తో ఢిల్లీ వైపు సాగిన రైతుల ఢిల్లీ చలో ఆం దోళన బుధవారం తీవ్రస్థాయి ఉద్రిక్తతల నడుమ ఆరంభమైంది. హర్యానా సరిహద్దులలో కనౌరీ వద్ద హర్యానా భద్రతా బలగాలకు జరిగిన ఘర్షణలో ఓ 21 ఏళ్ల రైతు శుభ్‌కరణ్ సింగ్ మృతి చెందాడు. ఈ ప్రాంతంలోనే పరిస్థితి పూర్తిగా చేయిదాటి రణరంగాన్ని తలపించింది. పంజాబ్ నుంచి తరలివచ్చిన రైతులను హర్యానా సరిహద్దుల్లోని శంభు, కనౌరీ వద్ద పోలీసులు, భద్రతా బలగాలు అటకాయించారు. దీనిని రైతులు ప్రతిఘటించారు. ముందుకు సాగేందుకు యత్నించారు. దీనితో వీరిని చెదరగొట్టేందుకు హర్యానా పోలీసులు వారిపై భాష్పవాయువు ప్రయోగించారు. పలు భద్రతా వలయాలను ఛేదించుకుంటూ, బారికేడ్లను తీసివేస్తూ రైతులు ముందుకు సాగడంతో అంబాల సమీపంలోని శంభు సరిహద్దు రణరంగం అయింది. వీరిని నిలువరించడానికి మధ్యాహ్యానికి మూడు సార్లు భాష్పవాయువు ప్రయోగించారు. ఇక్కడనే టియర్‌గ్యాస్ ప్రయోగానికి డ్రోన్లను కూడా వాడారు. దీనితో రైతులు భాష్పవాయువు నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీయాల్సి వచ్చింది. కనౌరిలో కూడా పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు. రైతులను చెదరగొట్టారు. ఈ ప్రాంతం పూర్తిగా ఉద్రిక్తంగా మారింది. ముందుకు వెళుతున్న రైతులు, అక్కడి హర్యానా పోలీసులు, భద్రతా బలగాల నడుమ దాదాపుగా సంకుల సమరం జరిగింది.ఘర్షణల నడుమ తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు రైతులలో ఒక్క రైతు శుభ్‌కరణ్‌సింగ్ ఇప్పటికే చనిపోయాడని పాటియాలలోని రాజీందర్ర ఆసుపత్రి ఉన్నతాధికారి ఎస్ రేఖీ విలేకరులకు తెలిపారు. కనౌరీ సరిహద్దు నుంచి గాయపడ్డ వారిని ఈ ఆసుపత్రికి తరలించారు. తమ వద్దకు తీసుకువచ్చిన రైతులలో శుభకరణ్ సింగ్ తలకు గాయం అయిందని రేఖీ వివరించారు. ఇప్పుడు మృతి చెందిన రైతు పంజాబ్‌లోని భటిండా జిల్లా బలోకే గ్రామం అని రైతు నేత బల్దేవ్ సింగ్ సిర్సా తెలిపారు. తమ ఆందోళన దశలో రైతు మృతి ఇది మొదటిదని రైతు నేతలు తెలిపారు. హర్యానా పోలీసులు రైతులపై జులుం సాగించారని, ఓ భాష్పవాయువు, మరో వైపు రబ్బర్ బుల్లెట్లు వాడారని. రైతులు మాస్క్‌లు ధరించి, కళ్లద్దాలు పెట్టుకుని తమను తాము పొగనుంచి రక్షించుకునేందుకు యత్నించారు. రైతుల కదలికలను పసికట్టేందుకు పలు చోట్ల డ్రోన్లను రంగంలోకి దింపారు. ఇవి ఆకాశంలో చక్కర్లు కొడుతూ కన్పించాయి. పలు ప్రాంతాల్లో రైతుల నేతలు అంతా శాంతియుతంగా ఉండాలని కోరడం కన్పించింది.అయితే ఇప్పటికే పరిస్థితి చేయించింది. యువరైతులు ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగకుండా రైతునేతల ప్రతినిధులు, కార్యకర్తలు రంగంలోకి దిగారు. రైతులు తమ ముందున్న బారికేడ్లను తొలిగించుకుంటూ హర్యానాలోకి దూసుకువచ్చేందుకు యత్నించడంతో ఈ చర్యకు పాల్పడ్డారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు యత్నించారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలు నాలుగో విడత కూడా విఫలం అయ్యాయి. దీనితో రెండు రోజుల విరామం తరువాత వేలాది మంది రైతులు ముందుకు కదిలారు. పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, పంటరుణ మాఫీల ప్రకటన రైతుల ప్రధాన డిమాండ్‌లుగా ఉన్నాయి. అయితే ప్రభుత్వ స్పందన సరిగ్గా లేకపోవడంతో రైతుల ఆందోళన బాట పడుతుంది. రైతుల ఢిల్లీ చలో ఈ నెల 13వ తేదీన ఆరంభం అయింది. అప్పటినుంచి రైతులు శంభు ఇతర సరిహద్దులలో ట్రక్కులు, ట్రాక్టర్లు, మినీవ్యాన్లలో మొహరించుకుని ఉన్నారు. రైతుల వద్ద ఉన్న పనిముట్లు తమకు ప్రమాదకరంగా ఉన్నాయని, రైతులు ముందుకు సాగకుండా చేయడమే తమ ముందున్న తక్షణ ఆలోచన , కర్తవ్యం అని భద్రతా బలగాలు నిర్ణయించుకున్నాయి. అధికార పనితీరు నుంచి కూడా ఈ దిశలో స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయని వెల్లడైంది.

ఐదో దఫా చర్చకు రండి

కేంద్ర మంత్రి ముండా పిలుపు

కాగా రైతులు శాంతియుతంగా ఉండాలని, సమస్యలను పరిష్కరించుకోవల్సి ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా పిలుపునిచ్చారు. రైతుల ప్రతినిధులతో చర్చలకు దిగిన త్రిసభ్య మంత్రుల బృందంలో ముండా కీలక పాత్ర పోషించారు. అన్ని విషయాల గురించి చర్చించుకోవచ్చు, ఐదో దఫాలకు రావాలని పిలుపు నిచ్చారు. ఎంఎస్‌పి ఇతర విషయాలపై అయినా చర్చలతో పరిష్కారం కుదురుతుందని, దీనిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

విజయం కోసం సంయమనం అవసరం

రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పిలుపు

ఉద్రిక్తతల నడుమనే రైతుల నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మనమంతా శాంతియుతంగా క్రమశిక్షణతో ఉండాలి. గెలుపు కావాలంటే సంయమనం అవసరం అని, గెలుద్ధామా ? వద్దా? అని ప్రశ్నించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీసే శక్తి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంయమనంతోనే విజయం వస్తుందని చెప్పారు. ఇంతకు ముందు రైతుల ఉద్యమం విజయవంతం అయిందని గుర్తు చేశారు. ఉద్యమం శాంతియుతంగా ఉంటుందని అంతకు ముందు సమావేశంలో ఈ నేత తెలిపారు. శాంతిని భగ్నపర్చడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

## అరాచకాలను అడ్డుకునేందుకే కాంగ్రెస్‌కు ఓటు

ఖమ్మం,అరాచకం, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ... ప్రలోభాలకు గురి చేసినా.. బెదిరించినా తన గెలుపునకు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీ నేతలు కలిసి ప్రజాస్వామ్యంగా పనిచేసే వారని తుమ్మల తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పించే బాధ్యత తనదన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. నాయకుడు ప్రజల్లో నుంచి రావాలని తుమ్మల అన్నారు. మార్కెట్ కమిటీలు... ఆలయ కమిటీల నియామకంలో పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ సమస్యలపై గ్రామ.. మండల కమిటీలు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు ఒత్తిళ్లతో తప్పులు చేశారన్నారని... అలాంటివి పునరావృతం అవొద్దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఆరు గ్యారంటీ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయని తుమ్మల అన్నారు.

# ఎట్టకేలకు యుపిలో పొత్తు

లక్నో: దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో మాజీ అఖిలేశ్‌యాదవ్ ముఖ్యమంత్రిని సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎట్టకేలకు పొత్తు ఖరారైంది. పొత్తుపై చర్చలు చేస్తేనే యూపీలో రాహుల్ గాంధీ భారత్ న్యాయయాత్రలో పాల్గొంటానని అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి అల్టిమేటం ఇచ్చిన నేపథ్యంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరుతుందా అనే అనుమానాలు మంగళవారం కూడా కొనసాగుతున్నాయి. అయితే ఎట్టకేలకు రెండు పార్టీల మధ్య ఎన్నికల పొత్తు ఖరారయినట్లు ఇరు పార్టీ నేతలు బుధవారం లక్నోలో సంయుక్తంగా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. కాగా అంతకు ముందు మొరాదాబాద్‌లో మీడియాతో మాట్లాడిన అఖిలేశ్ యాదవ్ రెండు పార్టీల మధ్య విభేదాలు తలెత్తడంతో ఊహాగానాలు తోసిపుచ్చారు.రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని, సీట్ల సర్దుబాటు కూడా త్వరలోనే పూర్తవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అఖిలేశ్ ప్రకటన తర్వాత కొద్ది గంటలకే సమాజ్‌వాది పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర చౌదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అవినాశ్ పాండే సంయుక్తంగా విలేఖరుల సమావేశంలో ఇరు పార్టీల మధ్య పొత్తుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. 80 లోక్‌సభ స్థానాలున్న వైసీపీలో కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ కంచుకోటలయిన రాయబరేలి, అమేథీతో పాటుగా కాన్పూర్ నగర్, ఫతేపూర్ సిక్రీ, బస్‌గావ్, సహరాన్‌పూర్, ప్రయాగ్‌రాజ్, మహరాజ్‌గంజ్, అమ్రోహా, ఝాన్సీ, బులంద్‌శహర్, ఘజియాబాద్, మథుర, సీతాపూర్, బారాబంకి, మోడీ దేవోరియాలతో పాటు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది.

ప్రియాంక కీలక పాత్ర?

ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదరడంలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, సోనియాగాంధీలు కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. యుపిలో భారత్ జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం ప్రియాంక, అఖిలేశ్ యాదవ్‌తో మాట్లాడినట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ కూడా రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన సీట్ల కోసం పట్టుబట్టడం లేదని నచ్చజెప్పిన తర్వాత ఇరుపార్టీల మధ్య పొత్తు చర్చలు ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే బెంగాల్‌లో మమతా బెనర్జీ రద్దుని తృణమూల్ కాంగ్రెస్ అన్ని స్థానాలకు ఒంటరిగా పోటీ ప్రకటించడం,అటు అరవింద్ కేజ్రీవాల్ ఆబ్కారీని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పంజాబ్‌లో తాము కూడా ఒంటరిగా ప్రకటించిన నేపథ్యంలో ఎంతో ఆర్డినెన్స్ ప్రారంభమయిన 'ఇండియా కూటమి' మనుగడ ప్రశ్నార్థకంగా మారిన విషయం తెలిసిందే.



కాంగ్రెస్ పార్టీ పెద్దన్న వైఖరి కారణంగానే తాము ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఆ పార్టీలు ఇప్పటికే స్పష్టం చేశాయి. ఈ తరుణంలో యూపీలో అఖిలేశ్ యాదవ్ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు కావడం వల్ల కూటమి మనుగడకు ఊపిరి పోసినట్లైంది. మరో వైపు చండీగఢ్ మేయర్ ఎన్నికలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఆప్ వైఖరిలో కూడా మార్పు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

## కెటిఆర్ చొరవతో జైలునుంచి విముక్తి

హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో ఓ హత్య కేసులో దుబాయ్‌లో జైలుశిక్ష అనుభవిస్తున్న ఐదుగురు తెలంగాణ వాసులకు విముక్తి లభించింది. నేపాల్‌కు చెందిన వాచ్‌మెన్ బహదూర్‌సింగ్ హత్య కేసులో ఐదుగురు సిరిసిల్ల వాసులకు జైలుశిక్ష పడింది. ముందుగా పదేళ్ల జైలుశిక్ష వేసిన దుబాయ్ కోర్టు ఆ తర్వాత 25 ఏళ్లకు వారి జైలుశిక్షను పొడిగించింది. ఇప్పటికే 18 ఏళ్ల జైలుశిక్ష అనుభవించారు. మరో ఏడేళ్లు శిక్ష అనుభవించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవ తీసుకున్నారు. నేపాల్‌కు వెళ్లి హత్యకు గురైన బహదూర్‌సింగ్ కుటుంబసభ్యులకు రూ.15 లక్షల పరిహారం అందజేశారు. అనంతరం వారితో క్షమాభిక్ష పత్రం రాయించారు. అయితే మారిన నిబంధనల మేరకు హతుని కుటుంబం క్షమాభిక్ష పెట్టినా.. వారిని విడుదల చేసేందుకు దుబాయ్ కోర్టు అంగీకరించలేదు.దాంతో తెలంగాణవాసుల తరఫు న్యాయవాదులు అనారోగ్య కారణాలు చూపుతూ మరోసారి వారి విడుదలకు ప్రయత్నించారు. దాంతో అనారోగ్య కారణాల రీత్యా వారిని ఏడేళ్లు ముందుగానే కోర్టు విడుదల చేసింది. దాంతో వారు దుబాయ్ నుంచి సిరిసిల్లకు చేరుకున్నారు. 18 ఏళ్ల తర్వాత కుటుంబసభ్యులను కలుసుకుని భావోద్వేగానికి

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com